August 21, Vaartha

# టిసిఎస్ ఐటి క్విజ్ 2011 విజేత ఎస్‌బిఒఎ స్కూల్

చెన్నై, ఆగస్టు 20 ప్రభాతవార్త

టాటా కన్సల్‌టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) సంస్థ చెన్నైలో టిసిఎస్ ఐటి క్విజ్ 2011 పేరుతో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు క్విజ్ పోటీ నిర్వహించింది. ఈ పోటీల్లో 115 స్కూళ్లకు చెందిన 1,500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

చెన్నై టిటికె రోడ్డులోని మ్యూజిక్ అకాడమిలో ఫైనల్స్ జరిగాయి. ఈ పోటీలో ఎస్‌బిఒఎ స్కూల్‌కు చెందిన ఆర్.ఆదిత్య, టిఎస్.గోఖుల్ విజేతలుగా నిలిచారు. బాల విద్యామందిర్ పాఠశాలకు చెందిన విశాల్ ఖటారియా, రిషిరాజశేఖరన్ రెండవ స్థానంలో నిలిచారు. విజేతలకు ఐటి శాఖ కార్యదర్శి, ఐఎఎస్ అధికారి సంతోష్‌బాబు బహుమతులను అందజేశారు.

